ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 02.12.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ రాజ్ భవన్ పేరును లోక్ భవన్ గా మారుస్తూ గవర్నర్ కార్యాలయం అధికారిక ప్రకటన చేసింది.

2. భద్రాద్రీ కొత్తగూడెంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ భూ విజ్ఞాన విశ్వ విద్యాలయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొద్ది సేపటి క్రితం శంకుస్థాపన చేశారు.

3. ఫ్యూచర్ సిటీ లో నిర్వహించే "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఈరోజు పరిశీలించారు. సభా ప్రాంగణంలో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.

4. దిత్వా తుఫాను ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈరోజు అక్కడక్కడా ఒక మోస్తారు వర్షాలు కురిసే ఆవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలియజేసింది.

**లోక్ భవన్**

రాజ్ భవన్ గా పిలుచుకుంటున్న హైదరాబాద్ లోని తెలంగాణ గవర్నర్ అధికారిక నివాసాన్ని ఇప్పటి నుంచి లోక్ భవన్ గా వ్యవహరించనున్నారు. ఈ మేరకు గవర్నర్ కార్యాలయం ఒక అధికారిక ప్రకటనను విడుదల చేసింది. "వికసిత్ భారత్" వైపు విశ్వాసంతో మనం ముందుకు సాగుతున్న నేపథ్యంలో మన ప్రజాస్వామ్య విలువల బలం , ఉత్సాహాన్ని

పునరుద్ధాటించడం కోసం గవర్నర్ అధికార నివాసం పేరు మార్చడం జరిగింద ని ఆ ప్రకటన పేర్కొంది. "లోక్ భవన్, తెలంగాణ" అనే కొత్త పేరు అన్ని అధికారిక అవసరాలు , సూచనలు, రికార్డుల కోసం తక్షణమే అమల్లోకి వస్తుందని వెల్లడించింది.

MSM

**రేవంత్ రెడ్డి**

భద్రాద్రీ కొత్తగూడెం జిల్లా కేంద్రంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ భూ విజ్ఞాన విశ్వ విద్యాలయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అపార ఖనిజ సంపదతో పాటు సింగరేణి లాంటి మరిన్ని సంస్థలను గుర్తించాలనే ఉద్దేశ్యంతో ఈ యూనివర్సిటీని ఏర్పాటు చే సినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ ఎన్నికల్లో అభివృద్ధి చేసే వాళ్లనే సర్పంచ్ లు గా ఎన్నుకోవాలని రేవంత్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.

బైట్ ... రేవంత్ రెడ్డి

ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి సహా పలువురు ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పిటిసి, భద్రాద్రీ కొత్తగూడెం

**శ్రీధర్ బాబు**

ఫ్యూచర్ సిటీ లో నిర్వహించే "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పరిశీలించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర విభాగాల ఉన్నతాధికారులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. సదస్సు ప్రాంగణంలో ఏర్పాట్లను మంత్రి స్వయంగా పరిశీలించి అధికారులకు సలహాలు, సూచనలు చేశారు. ఈనెల 5వ తేదీ లోపు పనులన్నీ పూర్తి చేసి... 6వ తేదీన డ్రై రన్ నిర్వహించాలని సూచించారు.

ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా... తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం అయ్యేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

జీఎస్

**మేడ్చల్ మల్కాజిగిరి**

గ్రీన్ ట్రైబ్యునల్ ఆదేశాలకు అనుగుణంగా హైదరాబాద్ శివారు లోని జవహర్ నగర్ డంప్ యార్డ్ ను నగరానికి దూరంగా తరలించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఈరోజు బీజేపీ నాయకులతో కలిసి డంప్ యార్డును పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... బీజేపీ పోరాటాలతో మూడుసార్లు గ్రీన్ ట్రైబ్యునల్ తీర్పు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికులు వాసనతో శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారని , కలుషిత నీటితో అనేక జబ్బులు వస్తున్నాయ ని ఆవేదన వ్యక్తం చేశారు.

జీఎస్

**సౌండ్ బైట్ ... సిరిసిల్ల**

యాసంగి సీజన్ ఆరంభమైనందున , వరిలో సాగుకు అనువైన రకాలను రైతులు ఎంచుకోవాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల వ్యవసాయ అధికారి దుర్గారాజు సూచించారు. రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అవగాహన సదస్సులో దుర్గరాజు మాట్లాడుతూ...

**బైట్ ... దుర్గరాజు, మండల వ్యవసాయాధికారి**

**పిటిసి, సిరిసిల్ల**

**దిత్వా తుఫాను:**

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఈరోజు ఉదయా నికి ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర తీర ప్రాంతాలకు సమీపంలో కేంద్రీకృతమై ఉంది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈరోజు అక్కడక్కడా ఒక మోస్తారు వర్షాలు కురిసే ఆవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలియజేసింది.

ప్రెస్ నోట్

**REVANTH REDDY**

కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై కేసులు పెడితే భయపడేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఇద్దరి పైనా కొత్తగా FIR నమోదు చేయడాన్ని ఆయన ఆక్షేపించారు. దేశ వ్యాప్తంగా ఓట్ల చోరీ ప్రచారాన్ని అడ్డుకోవాలనే మళ్లీ కేసులు పెట్టార ని ఆయన ఆరోపించారు . ఈ అక్రమ కేసులను ఖండిస్తూ ప్రధానమంత్రికి లేఖ రాస్తున్నా మని చెప్పారు . మరోవైపు మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా దీనిపై అభ్యంతరం వ్యక్తం చేశారు.

జీఎస్

**భూమి పూజ**

తెలంగాణను 'ఇండియా డిఫెన్స్ స్ట్రాటజిక్ హబ్' గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సమగ్ర రోడ్ మ్యాప్ రూపొందిస్తున్నట్లు రాష్ట్ర ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రాష్ట్రంలో డ్రోన్ మాన్యుఫ్యాక్చరింగ్ , టెస్టింగ్ కారిడార్ ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. 850 కోట్ల రూపాయల తో మహేశ్వరంలోని ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చర్ క్లస్టర్ లో ఏర్పాటు చేయనున్న 'జేఎస్ డబ్ల్యూ అన్ మ్యాన్డ్ ఏరియల్ వెహికల్ ఫెసిలిటీ' భూమి పూజకు ఈరోజు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఇప్పుడున్న పరిస్థితుల్లో డ్రోన్ల తయారీలో స్వయం సమృద్ధిని సాధించడం జాతీయ భద్రతకు అత్యంత అవసరమన్నారు. 2030 నాటికి దేశీయ డిఫెన్స్ యూఏవీ , డ్రోన్ మార్కెట్ వాల్యూ 5 బిలియన్ డాలర్లకు పెరిగే అవకాశముందన్నారు. ఈ పరిస్థితులను మనకు అనుకూలంగా మార్చుకునేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు.

జీఎస్

**టిపిసిసి**

హైదరాబాద్ లోని గాంధీభవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృతస్థాయి సమావేశం ఈరోజు నిర్వహించారు. ఏఐసిసి రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సహా పలువురు పార్టీ ముఖ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజ్ నూతన డీసీసీ అధ్యక్షులకు స్వాగతం పలికారు. అనంతరం ఆమె మట్లాడుతూ... ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షులు సైతం సొంత జిల్లాల విషయంలో జోక్యం చేసుకోకుండా, కేవలం ప్యానెల్ ద్వారా నిష్పక్షపాతంగా డీసీసీల ఎంపిక జరిగిందన్నారు. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి నేతృత్వంలో కుల సర్వే నిర్వహించినందుసే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జనగణనలో కుల సర్వే నిర్వహిస్తామని ప్రకటించారన్నారు.

HYD -PTC

**పవస్ కళ్యాణ్**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇటీవల తెలంగాణపై చేసిన వ్యాఖ్యల ను మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి తప్పు పట్టారు. తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సమాజాన్ని తక్కువ చేసి మాట్లాడటం పవన్ కళ్యాణ్ కు సరికాదన్నారు. రెండు రాష్ట్రాల ప్రజల మధ్య అన్నదమ్ముల అనుబంధం ఉంటుందని వారు అన్నారు. పవన్ కళ్యాణ్ తన వ్యాఖ్యలు ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

పిటిసి, హైదరాబాద్

**ఫుడ్ పాయిజస్**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్సీ వసతి గృహంలో కలుషిత ఆహారం తిని 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

పిటిసి, గద్వాల